## మల్లు బట్టి విక్రమార్కకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### పూల బొకే అందించి పట్టు శాలువతో సత్కరించిన జేబీ శౌరి





**తొలిసమయం, కొత్తగూడెం, జనవరి 10 :**
రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి శనివారం నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి సభ్యులు జే.బీ శౌరి. మధిర క్యాంప్ కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పలు సమస్యలు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా చైర్మన్ అల్లాడి నరసింహారావు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు ఎండి గౌస్ మోహినుద్దీన్, ఎన్ ఎస్ యు ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్, మాజీ కౌన్సిలర్లు తంగెళ్ల లక్ష్మణ్, మోరే రమేష్, మైనార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి దావూద్, ఓబీసీ జిల్లా కార్యదర్శి రంజిత్ నాయుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిస్సార్, నిరంజన్, యాకూబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట ప్రభుత్వ హైస్కూల్లో నేటి నుండి 18 వరకు ఉచిత ఆర్చరీ శిక్షణ



**నా సర్వతోముఖాభివృద్ధి పునాది మానుకోట ప్రభత్వ హైస్కూల్, అందులో భాగంగా సేవా దృక్పదంతో, మా నాన్న సాదుల ముట్టయ్య చారిటబుల్ మెమోరియల్ ట్రస్ట్ ఉచిత అర్చరీ శిక్షణకు స్వీకారం చుట్టాను**

**సంక్రాంతి సెలవుల సందర్బంగా విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి**

**సాదుల సారంగ పాణి**

**తొలి సమయం, మహబూబాబాద్ జనవరి10:**
నేటి నుండి ఈనెల 18వ తారీకు వరకు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఉచిత ఆర్చరీ శిక్షణా శిభిరాన్ని సాదుల ముత్తయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్నట్లు సాదుల సారంగపాణి తెలిపారు. ఈ శిక్షణ శిభిరం జాతీయ అర్చరీ డెవలప్ మెంట్ కమిటీ మెంబర్ పుట్ట శంకరయ్య పర్యవేక్షణలో కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా సాదుల సారంగపాణి మాట్లాడుతూ తీరిక లేని ఆధునిక జీవన విధానం, ఒత్తిడి తో




అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. వాటి పరిష్కార దిశగా క్రీడలు, వ్యాయామ, ప్రాముఖ్యతను తెలియజేయడం కోసం ఆర్చరీ క్రీడా విభాగాన్ని వేదికగా మా నాన్న సాధుల ముత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నాన్నారు. వారం రోజుల పాటుగా చేస్తున్న ఆర్చరీ ఉచిత శిక్షణ శిబిరాన్ని మానుకోట విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మానుకోట స్పోర్ట్స్ విభాగం, నేషనల్ బాస్కెట్ బాల్ క్రీడాకారులు ముల్లంగి ప్రతాప్, సాదుల ప్రకాష్, సీనియర్ అడ్వకేట్ తుంపిళ్ల శ్రీనివాస్, హైస్కూల్ ఇన్చార్జ హెడ్మాస్టర్ కేదాసు వాసుదేవ్, అడ్వకేట్ కొంపెల్లి వెంకటయ్య, నూకల బాలకృష్ణ రెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



జాతి అస్థిత్వం కోసం తన ఉన్నత ఉద్యోగాన్ని ఫణంగా పెట్టి, కుటుంబ సభ్యుల సంతోషాలకు దూరంగా ఎండనక, వాననక, చలనక, గుట్టల్లో, గుహల్లో, వాగుల్లో ఉండే దేవతల క్షేత్రాలను సందర్శిస్తూ, 9 తెగల గూడెల్లో, పెంట్లలో, గ్రామాల్లోని ఆదివాసీ తెగల ప్రజలతో మమేకమై వారి కష్టాలను తెలుసుకుంటూ, ఆదివాసీ తెగల సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటం, న్యాయ పోరాటం, రాజకీయ పోరాటం,సాంస్కృతిక పోరాటం చేస్తున్న అలుపెరుగని, విశ్రమించని పోరాటవీరుడు, ఆదివాసీ 9 తెగలధర్మయుద్ధం రూపశిల్పి చుంచు రామకృష్ణ గారికి 50 వసంతాల జన్మ దిన శుభాకాంక్షలు



ఆదివాసీ తెగల ఉద్యమ గొంతుక ... పాత్రికేయులు మీ అయోధ్య రామయ్య.